రత్నం, కెవ్వున కేకవేసి బల్లమీద పడిపోయింది. సూరయ్య తాత పూరడించబోయి రత్నాలుమీద చెయ్యి వేసాడు. రత్నాలు కదలలేదు, మెదలలేదు. సూరయ్య తాతరత్నాలు పరిస్థితికి వస్తుపోతూ, 'డాక్టరు బాబూ! రత్నాలుకి ఏమైనాదో సూడండి. అంటూ ప్రాధేయ పడుతున్నాడు.

సురేష్ కళ్ళంట నీళ్ళు సుడులా తిరుగుతున్నాయి. సూరయ్య తాతకేమని చెప్పగలడు. శీలం పోగొట్టుకున్న రత్నాలు ప్రాణంకూడా పోగొట్టుకున్నదని ఎలా చెప్పగలడు. దీనికంతకీ కారణం తనేనని ఎలా చెప్పగలడు. మూగబోయిన రత్నాలుని వదలి భారంగాగుడిసె బయటకు నడిచాడు డాక్టరు సురేష్. సూరయ్యతాత కొయ్యిలా నిలబడిపోయాడు.


ఆరోగ్య సౌభాగ్యములకు
మహిళలు ఆదారపడునవి.
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో :—

లోధ్ర

♦

గర్భపోషణకు, సుఖప్రసవమునకు :—

గర్భ రక్షక

♦

వేవిళ్ళకు మలబద్ధకమునకు :—
''మాదీఫల'' రసాయనం

♦

ప్రసవానంతరం బలమునకు
క్షీరవృద్ధికి :—

సౌభాగ్య శొంఠి

♦

70 సంవత్సరములకు పైగా
ప్రసిద్ధినొందిన ఔషధములు.
కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్,
మదరాసు-14

ఏజెంట్లు :
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ.


# మానవత్వంలేని మనుష్యులు

♦

* రచన: ''రత్నమాల'' *

♦

'గుడ్ మార్నింగ్ సత్యనారాయణ.'

గుడ్ మార్నింగ్, ఒకరికొకరు విష్ చేసుకుంటూ బృందావనం గార్డెన్ వేపు నడిచేరు మిత్రులిద్దరు. ఎప్పుడూ హుషారుగా వుండే సత్యం ఆరోజు ఎందుకో తెలియని బాధతో కుమిలిపోతున్నట్లు అతని ముఖవర్చసులు తెలుపుతున్నాయి.

గార్డెనులో ఇద్దరు ఒక బెంచీమీద కూర్చున్నారు. వారిద్దరిమధ్య నిశ్శబ్దం ప్రళయ తాండవం ఆడుతున్నది. ఆ నిశ్శబ్దాన్ని భరించలేక పోయాడు రమాకాంత్. నిశ్శబ్దాన్ని చీల్చివేసూ ఏరా నారాయణా అలాగున్నావు.

అబ్బే! ఏం లేదురా! అంటూ చిరునవ్వు నవ్వి ఊరుకున్నాడు.

లేదు, నారాయణా! నువ్వు ఏదో దాచుకోవాలని ప్రయత్నిస్తున్నావు. కానీ లాభంలేదు, ఈరోజు నీముఖంలో స్పష్టంగా విషాధా రేఖలు గోచరిస్తున్నాయి. ఏదేనా బాధకలిగినప్పుడు ఒకరితో చెప్పుకుంటే కొంత మనఃశాంతి కలుగుతుంది. నాతో చెప్పు నారాయణా, నాకు వీలయితే నా శాయశక్తులా నీకు సహాయంచేస్తాను.

రమాకాంత్! పూర్వం సీతాదేవి ఎన్నోకష్టాలు పడ్డాదని మన పురాణాలు చెప్పబడ్డాయి, కానీ కలికాలం అవటంచేత ఒక ఉత్తమ ఇల్లాలు ఏస్త్రీ పడని బాధలు పడుతున్నాది. పాపం ఆమెను ఆ కూపనరకం నుండి ఎలా తప్పించాలో అంతు చిక్కటంలేదు. ఒరేయ్! వాళ్ళ ఇంట్లో ఉన్నవాళ్లు 'మానవత్వం లేని మనుష్యులు, దుర్మార్గులు, రాక్షసులు. ప్రియాలోలులు వాళ్లకు అన్నా, చెల్లి అన్న తారతమ్యం కూడా కాలు ఆమెను ఆ నరకంనుండి తప్పించక పోతే నిండుప్రాలేదు, కూడా తియ్యటానికి వెనుకాడని దుర్మార్గులు. అలా జీవితం అవటానికి కారణం నువ్వు వింటే ఎంతో ఎంతో బాధపడతావు.

చెప్పు నారాయణా! పాపం అటువంటి వారిను రక్షించటమే మన కర్తవ్యం. ఆమె జీవిత గాథ నేను కూడా వింటాను చెప్పు.

చెబుతాను వినరా! మొదట ఈ లెటర్ చదువు అంటూ జేబులోంచి వుత్తరం తీసి ఇచ్చేడు. నారాయణ,

ప్రియమైన అన్నయ్యకు, వదినకు-

ఇప్పుడు నా ఆరోగ్యం ఏమీ బాగులేదు. రోజుకు రోజు నీరసపడిపోయి కాళ్ళలో బలంలేక, కనీసం నడవటానికి కూడా శక్తిలేకుండా పోయింది. నా ఆరోగ్యాన్ని చూసేవారు కాని నా పరిస్థితులను అర్థంచేసుకునేవారు గాని ఈ యింటిలో ఒక్కరుకూడా లేరు. నేను నిర్జీవప్రతిమగానే ఈ ఇంటిల్లో జీవిస్తున్నాను నా పరిస్థితులన్నీ మీకు తెలిసినవేకదా! ఇన్నాళ్ళు ఎలాగో జీవితాన్ని నెట్టుకొని వచ్చేను. కాని ఇంక నేను ఒక్క క్షణం కూడా వుండలేను. వెంటనే మా అన్నగారికి టెలిగ్రామ్ కొట్టండి. నేను ఇక్కడనుంచి వెళ్ళకుండా ఇంకా రెండు రోజులున్నట్లయితే తిన్నగా స్మశానానికే వెళ్ళవలసివచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. నాకు మీమీద స్వంత అన్న వదినలమీద వున్నంత చనువు అభిమానము వుండబట్టి మీకు వ్రాస్తున్నాను. మీరే నన్ను బాధలనుండి విముక్తిచేసి నా అశాంతి నిలయమైన జీవితానికి శాంతిని చేకూరుస్తారని ఆశిస్తున్నాను......

'నీరజ'

వుత్తరం చదవటం పూర్తి అయేసరికి రమాకాంతం కళ్లు చెమ్మగిల్లేయి. ఒరే నారాయణా వుత్తరంద్వారా కొంతవరకు అర్థమయింది మిగిలినదికూడా చెప్పు పాపం ఎంతవరకు అనుభవిస్తున్నదో అని కళ్ళు ఒత్తుకున్నాడు.

ఇద్దరూ కలసి ఇంటికి వచ్చి తోటలో కుర్చీలమీద కూర్చొని నీరజగాథ ఏకరవు పెట్టేడు నారాయణ.

*  *  *  *

నీరజ గొప్పఇంట్లో పుట్టింది. ఆమెకష్టాలంటే ఎరుగదు. తండ్రి గారాభంగా పెంచేడు. శుభముహూర్తాన్న ఆమెకు పెళ్ళిచెయ్యాలని నిశ్చయించుకొని విజయవాడలో మంచి సంబంధం చూసి అన్న చెల్లెకి, పండమార్కుల పదతిలో పెళ్ళిచేసేరు.

నీరజ మెట్టినింటికి అడుగుపెట్టింది. ఆమెజీవితం పూలబాటలా గడుస్తుందని తన్ను అందరూ పుట్టింట్లో లాగే ఆదరంగా చూస్తారని ఎన్నోకలలు కన్నది. అలాగే కొంతకాలం గడిచింది.

ఒక సంవత్సరం పండుగకి (నీరజ ఆడపడుచు)శాంత పుట్టింటికి వచ్చింది. వచ్చింది మొదలు ఒకటే గోల పెట్టింది.

అమా వాళ్లు నాకు సరిగ్గా తిండి పెట్టటంలేదు ఇంట్లో పనంతా నాచేత చేయిస్తున్నారు. నన్ను ఎంతో హీనంగా చూస్తున్నారు. నేను ఆ కాపరం చేయలేనమ్మా!

ఒదినా! అలా అనకండి. మా అన్నయ్య చాలమంచివాడు. నేను చెబుతాను రండి ఎన్నోవిధాల ప్రాధేయపడింది నీరజ. అది మొదలుకొని నీరజ జీవితంలో కష్టాలు ఎదుర్కొనటం ప్రారంభమైంది.

వేణుగోపాలరావు నీరజ భర్త సోదరిలోలుడు. చెల్లెలి మాట వేదవాక్కుగా భావిస్తాడు. తన భార్య అనే వ్యక్తి వున్నదనే మాట పూర్తిగా మరచిపోయి శాంతతో కులాసాగా రోజులు గడుపుతున్నాడు.

చల్ మోహన్ రంగా, అంటూ రంగసాని (శాంత) అన్నని వెంటబెట్టుకొని బీచ్‌లకు, సినిమాలకు, మార్కెట్లుకు, పిక్‌నిక్‌లకు వెళ్లుతూ కులాసాగా కాలము వెళ్ళబుచ్చుతున్నది. వయసు 40 సం॥ లు దాటినా తనస్వంత భర్తసంగతి మరచి, స్వంత అన్నతో వేషాలు వేయడము మొదలుపెట్టింది. అన్న డ్యూటీనుంచి రాగానే, అతని స్నానానికి పిల్లుపెట్టి స్నానముచేసిన తర్వాత,

ఆభరణములకు అతి శ్రేష్ఠమయినది,
డెక్కన్ డైమండ్స్
Pro ; మచ్చి నటరాజన్ శెట్టి.
65-C, డైమండ్ బజారు, తిరుచ్చిరాపల్లి-8.
DECCAN DIAMONDS
Prop :—MACHI NATARAJAN CHETTY,
65, DIAMOND BAZAAR, TIRUCHIRAPALLI-8.

ఒంటికి పౌడరు రాసి, ఇద్దరు ఒక మంచంమీద కూర్చొని చాక్లెట్‌లు తింటారు. ఈ దృష్టాలన్నీ, నీరజ అత్తగారు చూస్తూ, కూతురు (శాంత) సంతోషానికి అడ్డు వచ్చేదికాదు. కాని ఈ నరపశువులకు, శాంత ఆ ఇంట్లో అడుగుపెట్టిన దగ్గరనుంచి ఆ ఇంటిలో అశాంతి చెలరేగినదన్నమాట వాళ్ళకి గుర్తులేదు.

శాంతవచ్చిన దగ్గరనుంచి ఒదినగారిని ఏదో ఒకమాట ఆడుతూ తూలనాడేది. ఎంతో హీనంగా చూసేది. ఒకనాడు నీరజ భర్తకు ఒంట్లో బాగులేదని తెలిసి మదుంగ్లాసు పట్టుకొని బయలుదేరింది.

నువ్వెందుకే! పో..... అవతల ఆ అంట్లు ఎవరు తోముతారు, నీళ్లు ఎవరుతోడుతారు వెళ్లు అంటూ చేతిలో మందుగ్లాసు తీసుకొని తోసివేసింది సూర్యకాంతంలా అత్తగారు (కాంతమ్మ) నుదుటమీద చిమ్మినరక్తం తుడుచుకుంటూ దుఃఖాన్ని దిగమింగుతూ నూతి గట్టుచేరుకుంది. దీనంగా ప్రక్కవాటా వైపు చూసింది.

ఏమిటలా చూస్తావ్! పిచ్చిదాన్లా! వాళ్ళే నిన్ను ఆరుస్తారా, తీరుస్తారా, నీపని చేసుకోకుండా దిక్కులు చూడటందేనికి హూ...... ఈ అంట్లన్నీ తోమి త్వరగా తీసుకురా శాంత అధారటీ చెలాయించింది.




వేణుగోపాలరావు స్వతహాఃబుద్ధిమంతుడు. కొడుకు భార్యకు లొంగిపోని పోతున్నాడన్న దురుద్దేశ్యంతో మందుకలిపి ఇచ్చేడు. ఆ రోజునుండి చెల్లెలి చేతిలో కీలుబొమ్మయి భార్య జీవితంలో నిప్పులు రేపేడు.

కష్టాలు ఎరుగని నీరజ ఇంటిపనులన్నీ నే చేయటంచేత మృదువయిన శరీరం అలసిపోయి టెంపరేచర్ ఎక్కువయింది: ఆ యింట్లో మందుపోసే ధర్మదాతలు లేరు, రోజురోజుకి టెంపరేచర్ ఎక్కువవుతున్నది. నారాయణ భార్య ఆమె పరిస్థితి అర్థంచేసుకుని భర్తకు చెప్పి మందు ఇప్పించింది. రెండురోజులకు కోలుకుంది. అంత జ్వరంలో తను ఈ ఇంట్లో జీవించలేననీ చెప్పి ఎలాగయినా అన్నయ్యకి అర్జెంటుగా టెలిగ్రాఫు కొట్టమని, ఎన్నోకష్టాలు, పడి, చివరకు ఎడ్రసు సంపాదించి తన్ను భగవంతుడిలా కాపాడిన అన్నయ్య (నారాయణ)కి ఇచ్చి ఈ నరకకూపంనుండి తప్పించమని చెప్పింది.

నారాయణ ఆమె పరిస్థితి గ్రహించి వెంటవే టెలిగ్రాస్ కొట్టేడు:

చెల్లెలు ఇన్ని బాధలు పడుతున్నదని అతను ఇంతవరకూ అనుకోలేదు. ఇక్కడ వచ్చింతరువాత పరిస్థితులు అర్థంచేసుకొని నీరజను వెంట తీసుకుని వెళ్ళిపోయేడు.

*   *   ♦   *

ప్రియమైన నారాయణకి.

మీదయవలన మా అమ్మాయిని బ్రతికించుకున్నాము. మీరేగాని దయ చూపకపోతే చేజీతులా నీరజ జీవితం పాడైపోవును. మీరు మా అబ్బాయి లాంటివారు. మీకు పొగడ్తలన్న ఇష్టం ఉండదని తెలుసు. అయినా పొగడటంలేదు. మా అమ్మాయిని ప్రాణాలతో తిరిగి యిచ్చినందుకు మేము ఎంతో కృతజ్ఞులము. నీరజకి డాక్టరు పరీక్ష చేయించేము. మందు పెట్టినట్లు తెలిసింది. వెంటనే తీసుకురావటం మేలయింది. విరుగుడుకి మందు ఇప్పిన్నాము. మీ ఋణం ఎలా తీర్చుకోవాలో అర్థం కాలేదు.

ఇట్లు
నీరజతల్లి
(కామాక్షి)

ఈ అన్నా, చెల్లెల వ్యవహారం చూసి, చుట్టుప్రక్క అనున్న మహిళలు గుసగుసలు ప్రారంభించేరు. కాని వారు ఏమియు పట్టించుకోలేదు. విచ్చలవిడిగా అచ్చేసిన ఆంబోతుల్లా తిరుగుతున్నారు. మన సమాజమేమయింది? అగ్నిసాక్షిగా వివాహమాడిన స్త్రీని వదిలి, స్వంత చెల్లె

Edited and Published by A. N. Raghavachar, No. 6-B, Murugesa Mudali Sreet, Madras-1
Printed by R. Bakthavachalu Bharathamatha Press, No. 39, Anderson St, Madras-1.

# బంగారపు బిస్కట్టు

◆

* రచన; శ్రీ వేముల ప్రభాకరుడు *

◆

డబ్బుతీసుకుని బ్యాంకులోనుండి బయటకు వచ్చాడు బంగారయ్య. హాయిగా నీడలో ఇంటిదాకా ఉండి ఎండలోకి వచ్చాడు సన్నగా చెమటలు పడుతున్నాయి, భుజంపై నున్న తువాలుతో తుడుచుకుంటూ తిన్నగా రోడ్డువెంట నడసాగించాడు.

అది మిట్ట మధ్యాన్నం వేళకాబట్టి రోడ్డు నిర్మానుష్యంగానే ఉండవచ్చు. ఒక్క బంగారయ్యమాత్రం బిక్కు బిక్కుమంటూ ఎండలో పడి నడుస్తుండడం చూసి సోడా బద్రాడొకడు బండిని త్రోసుకుంటూ ఆశగా బంగారయ్య వైపు వస్తున్నాడు కాని వాడు చేరువగా వచ్చినా బంగారయ్య దేం పట్టించుకోవడం లేదు. ఆయనకు చాలా అర్జంట్ పనుంది. అది అంతా అర్జంట్ పనని చెప్పడానికి వీలేదు అందుకే చకచకా నడక సాగిస్తూనే ఉన్నాడు.

'అమ్మగారు చెప్పిన సంగతి మరిచిపోయేరు మరీమరీ చెప్పిరమ్మంది' పల్లెనుండి బయలుదేరే ముందు గుమ్మందాకావచ్చి చెప్పిపోయిన పనివాడిమాటలు ఆయన మనసులో తిరుగుతూనే ఉన్నాయి. అందుకే నడక వేగం పెంచాడు: కాని ఎదురుగా ఎండ ఆయన మొగం మీద పడి బాధపెడుతుంది. ఆ బాధనుండి తప్పించుకోడానికి కొద్దిగా తలక్రిందికి వంచాడు.

ఆశ్చర్యం! ఆయన నడక ఆగిపోయింది. ఆయన దృష్టి నిలిచిపోయింది. గుండె గుబగుబలాడింది, చెమట జోరు హెచ్చింది. ఒకసారి చుట్టూ పరికించి చూశాడు. కొద్ది దూరంలోనే ఒక వ్యక్తి. లుంగీ కట్టుకొని నైలాన్ షర్టు తొడుక్కొని ఉన్నాడు. గుబురుమీసాలు గడియారం పెట్టుకున్న చేతివి ప్రక్కనే ఉన్న సైకిలు సీటుపైమోపి నిలబడి ఉన్నాడు. పైనుండి చెట్టు నీడపడుతుంది.

బంగారయ్య హృదయంలో ఆందోళన ప్రారంభమయింది. ఆయన తనను పరికిస్తూనే ఉన్నాడనిపించింది. గుండెపై ఒక చేతిని వేసికొని మళ్ళీ ఆ చెట్టుక్రిందున్న మనిషిని పరిశీలనగా చూశాడు. కొంపమునిగింది. ఆయన తనవైపే చూస్తున్నాడు. అంతే కాదు తనవైపుకే కదలి వస్తున్నట్టున్నాడు.

బంగారయ్య మనసు తొందర పెడుతుంది. అటునుండి దృష్టిని మరల్చి మొదట తన దృష్టి నిలిచిపోయిన వైపు చూశాడు, తళతళా మెరిసిపోతుంది బంగారపుబిస్కట్టు. కాని ఆయన కళ్లు మెరిసిపోతున్న ఆ బిస్కట్టు వైపు ఎక్కువసేపు చూడలేకపోయాయి, గబుక్కున వంగి బంగారపు బిస్కట్టుపైపడి పరావర్తనం చెందుతున్న సూర్యకిరణాలను తనచేతితో మూసివేశాడు. కాని వణుకుతున్న ఆ చేతిపై ఇంతలోనే మరోభలమైన చేయి పడింది. భలంగా బంగారు బిస్కట్టును పట్టుకోడానికి ప్రయత్నిస్తూనే బంగారయ్య తలెత్తి చూశాడు. చూసిన వ్యక్తే ఆయన.

'అనుకున్నంత పని జరిగిపోయింని' బంగారయ్యమనసు బాధగా మూలగింది

'ఏం చేయనిప్పుడు? ఎలా వీని పీడ వదిలించుకోను. వాని చేయను విడిపించుకుని పారిపోనా? కాని 'వాడు నీకన్నా భలవంతుని లాగున్నాడు తెలుసా?' ఆయన అంతరాత్మ హెచ్చరించింది. మరి ఎలాగా? ఇంకాఇలాగె కొద్దిసేపున్నామంటే మూడవవాని చేయికూడా పడిపోతుంది ఎలా? యెలా?' అని బంగారయ్య మనసు పరిపరి విధాలపోతుంది.

'మిస్టర్ బిస్కట్టును వదుల్తావా లేదా?' ఖంగుమంధి గుబురు మీసాలయని కంఠం,

---

లుతో కాపురము చేస్తున్న ఆ నరపాతకుడిని సమాజం ఏందండించలేదు? ఈ ప్రపంచములో అమాయకురాలయిన నీరజ బ్రతుకు గంగపాలు కావలసిందేనా? మనుష్యుల్లో మానవత్వం నశించి పశువుల్లా ప్రవర్తించే ఈ లోకాన్ని ఏమనాలి? ఆరు నిండుసంవత్సరాలయినా, నీరజ బ్రతుకు ఇంకా చక్కబడలేదు. ఆ భగవంతుడు ఎప్పుడు దయచూపుతాడో? ఇలాగ ఎందరు వనితల జీవితాలు పాడవుచున్నవో కదా?

ఒరేయి. నారాయణగా, నువ్వుచేసిన మంచిపని ఒక అమాయకురాలి జీవితము గంగపాలు కాకుండా కాపాడేవు. అదేపదివేలురా? అని రమాకాంత్ చెప్పి కళ్ళంట జలజలమని కారుతున్న కన్నీటని తుడుచుకుంటూ, వస్తానుకా, ప్రొద్దుపోయింధని చెప్పి నిష్క్రమించేడు.